ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 22-2-2026 | పేజీలు: 16

# ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని దుర్వినియోగం చేయవద్దు

- ప్రభుత్వ రాయితీ బియ్యం పంపిణీ పారదర్శకంగా జర గాలి
- జిల్లాలోని రేషన్ డీలర్లతో పట్ట ణంలో సమావేశం ఏర్పాటు
- తెల్ల రేషన్ కార్డుదారులకు మాత్రమే రాయితీ బియ్యం తీసుకునే అర్హత
- బ్రోకర్ల తో కుమ్మక్కై రాయితీ బియ్యానికి దుర్వినియోగం పాల్పడితే చర్యలు తప్పవు
- ప్రజలు రాయితీ బియ్యాన్ని స ద్వినియోగం చేసుకోవాలి
- పదేపదే హద్దులు మీరి ప్రవ ర్తించిన బ్రోకర్లను బైండోవర్ చేస్తూ సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చే స్తామని హెచ్చరిక
- దుర్వినియోగానికి పాల్పడితే రేషన్ డీలర్ల పై క్రిమినల్ కేసు లు నమోదు
- ఇదివరకే బ్రోకర్ దర్యాప్తులో డీలర్ పై కేసు నమోదు అరే స్ట్ రిమాండ్ :ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డీ

10 లో

# పాత మొబైల్ ఫోన్లతో సైబర్ మోసాలు ఇద్దరు అరెస్ట్

- యజమానులు పాత మొబైల్ ఫోన్లు సిమ్ ల పట్ల జాగ్రత్తలు పాటించాలి
- ఈరోజు ఇద్దరు ఉత్తరప్రదేశ్ కి చెందిన నిందితుల అరెస్టు, రిమాండ్
- మొబైల్ ఫోన్ యజమానులు సరైన పత్రాలు బిల్లులు లేకుం డా మొబైల్ ఫోన్లను కొనవద్దు
- గత సంవత్సరం మార్చిలో ఐ దుగురు ఉత్తర ప్రదేశ్ కి చెంది న గ్యాంగ్ అరెస్టు
- ఆదిలాబాద్ డిఎస్పిఎల్. జీవ న్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ రూరల్ పరిధిలో ని రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద పాత కీప్యాడ్ మొబైల్ ఫోన్లు సేకరిస్తూ, వాటి ద్వారా భారీ ఎత్తున సైబర్ మోసాలకు పా ల్పడుతున్న ఇద్దరు వ్యక్తు ల ను పోలీసులు అరెస్ట్ చేసిన ట్లు ఆదిలాబాద్ డిఎస్పీఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నింది తులు పాత మొబైల్ ఫోన్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిలోని డేటా, సిమ్ కార్డులు,ఐ ఎం ఈ ఐ నంబర్లు సేకరించి, బ్యాంకు అధికారు లు లేదా కస్టమర్ కేర్ ప్రతిని ధులుగా నటిస్తూ అమాయక ప్రజలను ఓటిపిలు అడిగి మో సం చేసి వారి ఖాతాల నుండి డబ్బులు దోచుకునే వారని వి చారణలో వెల్లడైంది. స్క్రాప్ మొబైల్ భాగాలను హైద రా బాద్‌లో విక్రయిస్తూ లాభం పొందుతున్నట్లు నిందితులు అంగీకరించినట్టు తెలి పారు. పోలీసులు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వాటి వి వరాలు ఇలా ఉన్నాయి యా క్టివా స్కూటీ - 1,రెండు స్మార్ట్ ఫోన్లు, 20 కీ ప్యాడ్ మొబైల్ ఫోన్లు, 38 మొబైల్ బ్యాటరీ లు,మొబైల్ విడిభాగాలు జప్తు చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు




# జిల్లాలో మొట్టమొదటిసారిగా “ఖాకి కిడ్స్“ నూతన కార్యక్ర మం ప్రారంభం

- ఖాకి కిడ్స్“ గా పాఠశాల విద్యార్థులు
- అరైవ్ ఆలైవ్“ లో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించ డానికే నూతన కార్యక్రమం
- విద్యార్థులకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై అవగా హన కల్పిస్తూ నివారించడమే లక్ష్యం
- అవగాహన పొందిన ప్రతి ఒ క్క విద్యార్థి “ఖాకి కిడ్స్“ గా రూపాంతరం
- ప్రతి వారం మూడు పాఠశాల లో అవగాహనతో, మండలానికి ఒకరు చొప్పున సిబ్బంది కేటాయింపు
- నూతన కార్యక్రమంతో ప్రజలు హెల్మెట్ ధరించేలా మార్పును తీసుకురావడానికే లక్ష్యం
- సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరిచి నివా రించేందుకు జిల్లా పోలీసుల నూతన ప్రయత్నం
- స్కూల్ విద్యార్థులచే “ఖాకీ కిడ్స్“ పోస్టర్ ఆవిష్కరణ
- ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, సైబర్ నేరాలకు గురికాకుండా ఉంటామని ప్రతిజ్ఞ : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




11 లో

ఆదిలాబాద్ జిల్లాలో ప్రమాదా లను నివారించడానికి మొట్ట మొదటిసారిగా “ఖాకీ కిడ్స్“ పేరుతో నూతన కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం స్థానిక పోలీ సు హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ లాంచనంగా ప్రారంభించా రు. రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారి చే ప్రారంభించబడిన “అరైవ్ అలైవ్“ లో భాగంగా, ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణానికి




**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి)**

# సింగరేణి విజిలెన్స్ , బొగ్గు రవాణాలో బి. వెంకన్న ,ఐఆర్టీఎస్ మార్క్



**మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వంటి విస్తారమైన పారిశ్రామిక సంస్థలో పరిపాలన అనేది అనేక విభాగాల సమన్వయంతో నడిచే సమగ్ర ప్రక్రియ. గనులలో ప్రారంభమయ్యే ఉత్పత్తి ప్రక్రియ నుంచి ఆ బొగ్గు వినియోగదారుని చేరే వరకు ప్రతి దశలో పారదర్శకత, సమర్థత, క్రమశిక్షణ, సమయపాలన కీలకమైన అంశాలు. ఈ నేపథ్యంలో సివిల్స్ సర్వెంట్ అధికారి బి. వెంకన్న, ఐ ఆర్ టి ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్)అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలోనే సంస్థ వ్యవస్థపై తన ప్రత్యేకమైన పనితీరును స్పష్టంగా చూపిస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే కార్యాలయ సమీక్షలతో పాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రతి ఏరియాలో మొదటి పర్యటనలో గుర్తించిన అంశాలపై తరువాతి పర్యటనల్లో పురోగతిని సమీక్షించడం ఆయన పనితీరులోని ప్రత్యేకత. ఇది కేవలం పరిశీలనతో ముగిసే ప్రక్రియ కాకుండా, నిరంతర అనుసరణతో కూడిన పరిపాలనా విధానాన్ని ప్రతిబింబిస్తోంది. గని ప్రాంతాల్లో అధికారులతో చర్చలు జరిపి పనితీరు మెరుగుదల దిశగా ఆలోచనలు పంచుకుంటున్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో కూడా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవడం ద్వారా పరిపాలనలో పరస్పర విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. బొగ్గు రవాణా వ్యవస్థపై ఆయన చూపుతున్న శ్రద్ధ సంస్థ పనితీరులో స్పష్టంగా కనిపిస్తుంది. ఉత్పత్తి ఎంత ముఖ్యమో, ఆ ఉత్పత్తి సమయానికి సరైన గమ్యస్థానానికి చేరడం అంతకంటే ముఖ్యమనే దృష్టితో ప్రతి ఏరియాలో డిస్పాచ్ కేంద్రాలు, రైలు సైడింగులు, ట్రక్ లోడింగ్ పాయింట్లు, రవాణా మార్గాలు, ఈ-డిస్పాచ్ విధానాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. రవాణా ప్రక్రియలో సమయపాలన, పారదర్శకత, విభాగాల మధ్య సమన్వయం వంటి అంశాలపై సమీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు ఇస్తున్నారు. రైల్వే సేవల్లో అనుభవం కలిగిన ఐ ఆర్ టి ఎస్ అధికారి కావడంతో లాజిస్టిక్స్ వ్యవస్థపై ఆయనకు ఉన్న అవగాహన సంస్థ కార్యకలాపాలకు ఉపయోగపడుతోంది. కేవలం ఆచార పరిమితంగా కాకుండా, సంస్థలో విజిలెన్స్ సంస్కృతి మరింత బలపడే దిశగా నిర్వహించబడినవిగా నిలిచాయి. చీఫ్ విజిలెన్స్ అధికారిగా ఆయన వ్యవస్థలో నిబంధనల అమలు, అంతర్గత పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై క్రమబద్ధమైన సమీక్షలు నిర్వహిస్తున్నారు. విజిలెన్స్‌ను కేవలం శిక్షాత్మక ప్రక్రియగా కాకుండా, విధానాలు సక్రమంగా అమలవుతున్నాయో లేదో నిరంతరం పరిశీలించే బాధ్యతగా భావిస్తున్నారు. దీనివల్ల సంస్థలో బాధ్యతాయుత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకుంటున్నారు. పై అధికారులకు గౌరవం ఇస్తూ, వారి మార్గదర్శకత్వంలో పనిచేస్తూనే తోటి అధికారులతో సమన్వయంతో ముందుకు సాగుతున్న తీరు ఆయన పరిపాలనా శైలిలో స్పష్టంగా కనిపిస్తోంది. నిర్ణయాల అమలులో పరస్పర సహకారం, విభాగాల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయి అధికారులతో నిరంతర సంబంధం కొనసాగించడం ద్వారా సమగ్ర పరిపాలనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ విధానం సంస్థలో సానుకూల వాతావరణాన్ని తీసుకువస్తోంది. సింగరేణి వంటి మహత్తర సంస్థలో అతి తక్కువ సమయంలోనే అన్ని ఏరియాలను సందర్శించి, గని కార్యకలాపాలు మరియు బొగ్గు రవాణా విధానంపై సమగ్ర అవగాహన సాధించడం ఆయన పనితనానికి నిదర్శనం.

# గూడెం బుద్ధ విహార్ స్థలం పై,ముదురుతున్న వివాదం,తహసీల్దార్ కు వినతి పత్రం....బౌద్ధ బాంధవులు...



**చింతలమానేపల్లి :ఫిబ్రవరి 21,(ప్రజాజ్యోతి )ప్రతినిధి:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లిమండల పరిధిలోని గూడెం గ్రామంలోవద్రంగి కి కేటాయించిన బిల్డింగ్ కూలి పోయే స్థితికి ఉన్నందున, గూడెం గ్రామ బౌద్ధ బంధవులు మరమత్తులు చెసి బుద్ధ విహార్ గా వినియోగించు కుంటున్నమని, ఇట్టి స్థలంలో వివాదం కొంతమంది సృష్టించి ఇబ్బందులు పెడుతున్నందున మీడియాను ఆశ్రయించి, లావణ్య,, అనిత మాట్లాడుతూ గతసంవత్సరములో వంద్రంగి పనులకోసం గత ప్రభుత్వ ము ఎస్సి కమ్యూనిటీ కొరకు మంజూరు ఐనా భవనం బిల్డింగ్ ఖాళీగా ఉన్నందునఉమ్మడి బెజ్జూర్ మండల తహసీల్దార్ మోహన్ రావు ఈ బిల్డింగ్ బుద్ధ విహార్ కోసం పూజలు చేసుకోవాలని బిల్డింగ్ కేటాయించగా గత 30సంవత్సరాలనుండి అంబేద్కర్ జయంతి, బుద్ధవిహార్ కార్యక్రమలు నిర్వహిస్తున్నామని, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇచ్చిన తీర్మానం ఉందని,ఇట్టి స్థలం కొంతమంది కన్నెరా చేస్తూ ఈ స్థలం మీది కాదు అంగడి బజారు,రైతువేదిక, క్రీడాప్రాంగణ అంటూ,కొంతమంది దుష్ప్రచారం చేయుటకు ప్రయత్నిస్తున్నారని, మాకేలాంటి నష్టం పరిహారం జరిగినవీరే బాధ్యలని లావణ్య, అనిత మీడియా తో విన్నావుస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా,మా బుద్ధావిహార్ స్థలం విడిచి పెట్టమని ఒక వేళ మాకు న్యాయం జరుగని యెడల ఆందోళన కార్యక్రమం చేపడుతమని హెచ్చరించారు..గ్రామస్తులను వివరణ కోరగా బుద్ధ విహార్ స్థలం ఉన్నది వాస్తవమే, కానీ ఉన్న స్థలం కంటే ఎక్కువ స్థలం ఆక్రమిస్తున్నారని,వారు తెలిపారు.ఇట్టి విషయం పై తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు.. తహసీల్దార్ సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని, పారెస్ట్, రెవిన్యూ సంయుక్త సర్వే నిర్వహిస్తామని అన్నారని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమం లో గూడెం బుద్ధవిహార్ కమిటీ సభ్యులు, దళిత బంధువులు పాల్గొన్నారు.

# చెడిపోయిన చేతి పంపుకు మరమ్మత్తులు

**పెంచికల్ పేట్ మండలం, ఫిబ్రవరి. 21:ప్రజాజ్యోతి:** పోతపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గల చేతి పంపు చెడిపోవడంతో నూతన పైపులను అమర్చి మరమ్మత్తులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోచన్న మాట్లాడుతూ వచ్చేది వేసవి కాలం కావున పోతేపల్లి గ్రామపంచాయతీ లోని ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉన్న వెంటనే మరమ్మత్తులు చేపడతానని మరియు గ్రామ అభివృద్ధికి తోడుపడతానని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోచన్నతో పాటు కార్యదర్శి రాకేష్ గ్రామస్తులు నవీన్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాంపూర్ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నేడు సింగరేణి కార్మికుల మహాసభ



**మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** శ్రీరాంపూర్ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం ) సింగరేణి కార్మికుల మహాసభ ను భారీగా నిర్వహిస్తున్నారు . సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సింగరేణి కొల్లరీస్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మహాసభ నిర్వహించనున్నట్లు ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకరరావు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా మాజీ కార్మిక శాఖ మంత్రి, మాజీ ఎంపీ, అఖిల భారత ఐఎన్టీయూసీ అధ్యక్షులు, సీడబ్ల్యూసీ సభ్యులు, జి. సంజీవ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు, మంచిర్యాల ఎమ్మెల్యే, మాజీ జిల్లా అధ్యక్షులు, శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఎన్‌సీడబ్ల్యూ సభ్యులు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ లు హాజరు అవుతున్నట్లు తెలిపారు .సింగరేణిలో నెలకొన్న కార్మిక సమస్యలు, వేతనాల అంశాలు, ఉద్యోగ భద్రత, కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు, రిటైర్డ్ కార్మికుల సంక్షేమం తదితర కీలక అంశాలపై ఈ మహాసభలో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభ నేడు సాయంత్రం 5 గంటలకు వెంకటేశ్వర టెంపుల్ కంపౌండ్, పీటర్ కాలనీ, శ్రీరాంపూర్ లో జరుగుతుందని వివరించారు .ఈ మహా సభకు సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, రిటైర్డ్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శ్రీరాంపూర్ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మహాసభ నిర్వహించనున్నట్లు ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకరరావు తెలిపారు.

# 51 డివిజన్ కార్పొరేటర్ నీలి శ్రీనివాస్ ( కాంగ్రెస్) కు ఘన సన్మానం

**మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీలో గల అవర్ డ్రీమ్ ప్రాజెక్టు కార్యాలయంలో 51 వ డివిజన్ నుంచి కార్పొరేటర్ గా ఎన్నికైన నీలి శ్రీనివాస్ ను మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో నీలి శ్రీనివాస్ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు బీసీ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అతన్ని గుర్తించి కార్పొరేటర్ గా అవకాశం ఇవ్వడం బీసీలుగా హర్షిస్తున్నామన్నారు.అలాగే రాబోయే రోజుల్లో నీలి శ్రీనివాస్ బీసీలకు వెన్నుదన్నుగా ఉంటూ రిజర్వేషన్ల సాధన ఉద్యమంలో తన వంతు పాత్రను పోషించాలని ఆకాంక్షిస్తున్నామని, అలాగే మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి రాజకీయాల్లో రాణించాలని కోరుకుంటున్నామని తెలిపారు



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అధికారుల పర్యవేక్షణ

**జైపూర్, ఫిబ్రవరి 21: ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శనివారం ఎంపీడీవో సత్యనారాయణ ప్రత్యక్షంగా పరిశీలించారు. హౌసింగ్ శాఖ ఏఈ కాంక్ష, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్‌లతో కలిసి ఆయన నిర్మాణ ప్రదేశాలను సందర్శించారు.పనుల పురోగతి, నాణ్యత, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా ఆరా తీశారు. లబ్ధిదారులు గృహ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అవసరమైన సాంకేతిక సలహాలు అందిస్తూ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకం కావడంతో, ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతతో పాటు సమయానికి పూర్తి



కావాలని ఎంపీడీవో స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో అధికారులు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, లబ్ధిదారులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు.లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకొని గృహాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# సింగరేణిలో నాన్‌ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో (ఎస్ సిసిఎల్ ) నాన్‌ఎగ్జిక్యూటివ్ కేడర్ పోస్టుల భర్తీకి యాజమాన్యం అనుమతి ఇచ్చింది. అర్హత కలిగిన అంతర్గత అభ్యర్థుల (ఇంటర్నల్ క్యాండి డేట్ స్ ) ద్వారా ఈ నియామకాలు చేపట్టనున్నట్లు సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ ద్వారా వెల్లడించింది. ఈ నియామకాలలో భాగంగా జూనియర్ కెమిస్ట్ / జూనియర్ టెక్నికల్ ఇన్‌స్పెక్టర్ (టి అండ్ ఎస్ గ్రేడ్‌డి) పోస్టులకు మొత్తం 17 ఖాళీలు భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. అర్హత కలిగిన అంతర్గత ఉద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఈ సర్క్యులర్‌ను జారీ చేసినట్లు తెలిపారు. అన్ని గనులు, విభాగాల అధిపతులు ఈ నియామకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా చేపట్టనున్నారు. ఈ నెల 20 మధ్యాహ్నం 12 గంటల నుంచి మార్చి 4, 2026 సాయంత్రం 5 గంటల వరకు సింగరేణి అధికారిక వెబ్‌సైట్ www.scclmines.com/internal ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను జతపరచి, సంబంధిత విభాగాధిపతుల ద్వారా హార్డ్ కాపీగా సమర్పించాలని సూచించారు. ఈ దరఖాస్తులు కొత్తగూడెంలోని జనరల్ మేనేజర్ (పర్సనల్) ఈ ఈ & ఆర్ సి కార్యాలయానికి మార్చి 13, 2026 లోపు చేరేలా పంపాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: 20-02-2026 మధ్యాహ్నం 12.00 గంటలకు, ఆన్‌లైన్ దరఖాస్తుల ముగింపు: 04-03-2026 సాయంత్రం 5.00 గంటలకు



,యూనిట్ స్థాయిలో హార్డ్ కాపీల స్వీకరణకు చివరి తేది: 07-03-2026 సాయంత్రం 5.00 గంటలకు ఏరియా జీఎం కార్యాలయానికి పంపే చివరి తేది: 10-03-2026 సాయంత్రం 5.00 గంటలకు ,కార్పొరేట్ కార్యాలయానికి దరఖాస్తులు చేరవలసిన చివరి తేది: 13-03-2026 సాయంత్రం 5.00 గంటలకు చేరాలి .ఈ అవకాశాన్ని అర్హత కలిగిన సింగరేణి అంతర్గత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరింది. అంతర్గత అభ్యర్థులకు వయస్సు పరిమితి (ఏజ్ బార్) లేదని స్పష్టంగా ప్రకటించారు. సేవలో ఉండగానే అవసరమైన అర్హతలు సాధించిన అంతర్గత అభ్యర్థులకు సంబంధించి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌ఓసీ) విషయంలో, గతంలో జారీ చేసిన సర్క్యులర్ మార్గదర్శకాలను (12-11-2012, 01-03-2022, 16-06-2023 తేదీల సర్క్యులర్లు) గనులు / విభాగాల అధిపతులు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల హార్డ్ కాపీలు పంపే ముందు ఎన్‌ఓసీ పొందాల్సి ఉంటుందని తెలిపారు.

# మిట్టపల్లి గ్రామ పంచాయతీపై ఎంఎండీవో ఆకస్మిక తనిఖీ

**జైపూర్, ఫిబ్రవరి 21: ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామ పంచాయతీని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించారు.తన పర్యటనలో భాగంగా గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల నాణ్యత, హాజరు నమోదు, వేతనాల చెల్లింపులపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులకు సమయానికి ఇళ్లు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.( గామంలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అంగనవాడి కేంద్రం తో పాటు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్నును 100 శాతం సకాలంలో వసూలు చేయాలని గ్రామ అధికారులకు ఎంఎండీవో స్పష్టం చేశారు.ఆదాయ



వనరులను పెంపొందించి గ్రామాభివృద్ధికి వినియోగించాలన్నారు. గామ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామెర మనోహర్, పంచాయతీ కార్యదర్శి సాయికిరణ్ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను తప్పకుండా బడికి పంపించాలి.

**జన్నారం,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి) :** తల్లిదండ్రులు బడీ ఈడు పిల్లల్ని తప్పకుండా బడికి పంపించాలని కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్ లోతొర్రె సర్పంచ్ బోడ శంకర్ లు అన్నారు.శనివారం రోజున మండలంలోని కిష్టాపూర్, లోతొర్రే గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాల కు చెందిన విద్యార్థి తండ్రి నస్పూరి సత్యవతి తిరుపతి దంపతులు పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనం కొరకై రూపాయలు ఐదు వేల విలువగల భోజనం ప్లేట్లను సర్పంచ్ వాసాల నరేష్ చేతుల మీద విరాళంగా అందజేశారు.అనంతరం నూతన సర్పంచ్ వాసాల నరేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్లు పోతుగంటి సప్న, యమునా జ్యోతిరామ్, ప్రధానోపాధ్యాయులు లావుడ్య సుధాకర్ నాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# 50 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పెట్టం స్వరూప లక్ష్మణ్ లకు సన్మానం



**మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్ 50 వ డివిజన్ కార్పొరేటర్ గా బీఆర్ ఎస్ పార్టీ నుండి పోటీ చేసి గెలుపొందిన శ్రీమతి పెట్టం స్వరూప - లక్ష్మణ లను సన్మానం చేశారు తెలంగాణ ఉద్యమ కారుడు , టిబిజికేఎస్ శ్రీరాంపూర్ మాజీ ఉపాధ్యక్షుడు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు , లక్ష్మీనగర్ నివాసి పెట్టం లక్ష్మన్ అని అయన శ్రీమతి పెట్టం స్వరూప 50 వ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందినందుకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు వి అశోక్ , భీమ్ సేన్ , అంజన్న , చారు , చంద్రమొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో అందని ద్రాక్షలా చైర్పర్సన్ పదవి?



**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో 1965 ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ యాక్ట్ ప్రకారం చైర్పర్సన్/మేయర్లను ఓటర్లే నేరుగా మున్సిపల్ చైర్పర్సన్ ను, కార్పొరేషన్లో మేయర్ ను ఎన్నుకునే విధానం అమలులో ఉండేది.కానీ కొన్ని రాజకీయ పరిస్థితుల మార్పుల్లో భాగంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 2006లో 1965 మున్సిపల్ యాక్ట్ చట్టంలో కొంత మార్పులు చేర్పులు చేసారు.చట్టంలో మార్పులు చేర్పుల్లో భాగంగా ఆనాటి ప్రభుత్వం పాలనలో మున్సిపాలిటీలో కౌన్సిలర్లను,కార్పొరేషన్ లో కార్పొరేటర్ ను ప్రజలు ఓటు ద్వారా నేరుగా ఎన్నుకుంటారు.కౌన్సిలర్లు మున్సిపాలిటీలలో చైర్పర్సన్/ వైస్ చైర్పర్సన్ ను మెజారిటీ కౌన్సిలర్ ఓట్లను బట్టి ఎన్నుకోబడతారు.కార్పొరేషన్ లో కార్పొరేటర్ లను ప్రజలు విలువైన ఓటు ద్వారా ఎన్నుకోవడం జరుగుతుంది.ఎన్నికల్లో విజయం సాధించిన కార్పొరేటర్లు మేయర్/డిప్యూటీ మేయర్ ను మెజారిటీ కార్పొరేటర్ ల ద్వారా ఎన్నుకుంటారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2006 లో కొన్ని రాజకీయ సమీకరణలో భాగంగా చైర్పర్సన్/మేయర్ ను ప్రజలు ఎన్నుకోవడం చేత వారికి కౌన్సిల్ సభ్యులైన కౌన్సిలర్లకు కార్పొరేటర్లకు కొంత సంఘర్షణలు జరగడం పరిపాటిగా మారింది అనేది సమాచారం.అంతేకాకుండా మేయర్ నిర్ణయాలపై కార్పొరేటర్లకు మున్సిపాలిటీల్లో చైర్పర్సన్ నిర్ణయాలకు కౌన్సిలర్లకు మధ్య సఖ్యత లేకపోవడంతో చైర్పర్సన్/మేయర్ పరిపాలనలో కొంత లోపం అభివృద్ధి పనులలో కుంటుతనం కనిపించిందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.ప్రజలు ప్రస్తుతం రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు అనే వజ్రయుధంతో పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ను నేరుగా ఎన్నుకుంటున్నారు.నేటి సమాజంలో పరిస్థితిలో రాజకీయ పార్టీ కొంతవరకు ప్రజల్లో ఆదరణ కలిగిన నాయకుడి కంటే పార్టీలు వారి రాజకీయ భవిష్యత్ కోసం కొంతమంది ప్రజా నాయకుల గొంతునొక్కి ఇష్ట రాజ్యాంగ వారి అనుచరులలో ఒకరిని ఎంపిక చేసే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారు.మున్సిపాలిటీ నిధులతో పురపాలికలో జరిగే అభివృద్ధి కౌన్సిలర్ ప్రత్తిపాదన పై జరగాలి కానీ ఇక్కడ కొన్ని సందర్భాల్లో చైర్పర్సన్ దయ చూపితే కౌన్సిలర్ వార్డ్లో అభివృద్ధి అడుగు పడే దుస్థితి,కార్పొరేషన్ లో కార్పొరేటర్ అతని డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం కౌన్సిల్ ముందు మొర పెట్టుకుంటే మేయర్ మనసు కరిగితే కొంత అభివృద్ధి జరిగే ఆస్కారం ఉంది.కొన్ని సందర్భాల్లో మున్సిపల్ లో చైర్పర్సన్తో పాటుగా నియోజకవర్గం ఎమ్మెల్యే ఆశీస్సులు సైతం కావాలని రాజకీయ నిపుణులు అంటున్నారు.కార్పొరేషన్ లో మేయర్ తో పాటుగా నియోజకవర్గం ఎమ్మెల్యేతో కలివిడిగా ఉండాల్సిన పరిస్థితి నెలకొందని తెలుస్తుంది.

## పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలి

**దండేపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** ఏండ్ల తరబడి సాగు చేసుకుంటున్న పోడు భూములకు తక్షణమే హక్కుపత్రాలు అందించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టిఎజిఎస్) జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం అన్నారు. శనివారం మండలంలోని కోయపోషంగూడెంలో నిర్వహించిన ఆదివాసి గిరిజన సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోయపోషంగూడెం ఆదివాసీలు తరతరాలుగా పోడు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అయితే, రాష్ట్రంలో పోడు భూముల గుర్తింపు ప్రక్రియలో అటవీ శాఖ అధికారులు ఉద్దేశపూర్వకంగానే ఈ గ్రామాన్ని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో వీరికి తీవ్ర అన్యాయం జరిగిందని, అధికారంలోకి వస్తే మిగిలిన పోడు రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పటి వరకు ఇక్కడి ఆదివాసీలను ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.నిరంతర పోరాటాల ఫలితంగా గత ఏడాది అటవీ హక్కుల గ్రామ కమిటీ (ఎఫ్ఆర్సి) ని ఏర్పాటు చేసినప్పటికీ, అధికారులు ఇప్పటి వరకు భూమి సర్వే చేపట్టకపోవడం దారుణమన్నారు. "రాజకీయ నాయకులకు ఆదివాసీల ఓట్లు కావాలి కానీ, వారి బాధలు పట్టవా?" అని నిలదీశారు. తక్షణమే అధికారులు స్పందించి, సాగులో ఉన్న ఆదివాసీలందరికీ సర్వే నిర్వహించి హక్కుపత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.





## కలెక్టరు చేతుల మీదుగా పురస్కారం అందుకున్న 102 పైలెట్ కొట్టె రవి

**జన్నారం,ఫిబ్రవరి 21,ప్రజాజ్యోతి:** తెలంగాణ వ్యాప్తంగా 102 అంబులెన్స్ ద్వారా అత్యుత్తమ సేవలను అందించినందుకు 102 పైలెట్ కొట్టె రవి కుమార్ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా స్టార్ పైలెట్ అవార్డును అందుకున్నారు. అలాగే 108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ చుంచు తిరుపతి కూడ కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్, మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ కొండలరావు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 102 అంబులెన్స్ ద్వారా అత్యుత్తమ సేవలను అందించడంలో మంచిర్యాల జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. అనంతరం పురస్కారాలు అందుకున్న పైలెట్ కొట్టే రవికుమార్, మెడికల్ టెక్నీషియన్ చుంచు తిరుపతి లను వారు అభినందనలు.

## చెన్నూర్ పట్టణంలో మున్సిపాలిటీ 12 వ వార్డు లో 10 సంవత్సరాల నీటి కొరతకు పరిష్కారం



మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 12 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నజ్మా,ఆమెర్ (ఖలీల్ భాయ్ ) ఎన్నికల ప్రచారం లో శిశుమందిర్ స్కూల్ వీధి వాసులు వారికీ గత 10 సంవత్సరాల నుండి నీటి కొరత ఉంది మాకు బోర్ వేయించి మోటర్ ఇప్పియగలరని ప్రజలు కోరారు .ఈ ముఖ్య విషయాన్ని ఖలీల్ భాయ్ మంత్రి డా . వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లగా నీటి సమస్యను తెలుసుకున్న మంత్రి వెంటనే బోర్ సంక్షన్ చేయించి మోటర్ బిగించడం జరిగింది . చెన్నూర్ మున్సిపాలిటీ చైర్మన్ పెద్దింటి పద్మ , వైస్ చైర్మన్ వినయ్ , 12 వ వార్డు కౌన్సిలర్ నజ్మా ఆమెర్, పట్టణ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ ల చేతులమీదుగా మోటర్ స్టార్ట్ చెసి నీటి కొరతకు పరిష్కారం చూపారు .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతర్ల నాగరాజు, బెల్లంకొండ జనార్ధన్, లింగంపల్లి మహేష్, షేక్ అతిఫ్, అన్వార్, సంతోష్ లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా కాలనీ వాసులు మంత్రి డా. వివేక్ వెంకటస్వామి కి 12 వ వార్డు కౌన్సిలర్ నజ్మా కు కృతజ్ఞతలు తెలిపారు

## మంచిర్యాల హమాలివాడ పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరీ నిందితుడి అరెస్ట్

**మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణంలోని హమాలివాడ పోచమ్మ చెరువు కట్టపై ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో శు క్రవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం ఆలయ తలుపులను పగలగొట్టి దుండగులు లోపలికి ప్రవేశించి, అమ్మవారి ఉండితోపాటు ఆభరణాల కోసం వెతికారు. ఈ ఘటనతో భక్తుల్లో ఆందోళన నెలకొంది. ఇదివరకు కూడా ఈ ఆలయంలో చోరీలు జరగడం గమనార్హం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాత్రిపూట పోలీసుల పెట్రోలింగ్ను పెంచాలని భక్తులు, స్థానికులు కోరారు. ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**నిందితుడి అరెస్ట్..ఎస్ఐ తిరుపతి ..........**

ఈ ఆలయ చోరీ కేసులో నిందితుడిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయాన్ని ఎస్ఐ తిరుపతి శనివారం తెలిపారు వ. పూర్తి వివరాల ప్రకారం, గుమ్మడి సారయ్య అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆలయ ఉండిని పగలగొట్టి సుమారు 3 వేల నగదును దొంగిలించినట్లు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. అదేవిధంగా, ఈ నెల 19న హనుమాన్ టెంపుల్లో కూడా 5 వేల నగదు దొంగతనం చేసినట్లు నిందితుడు అంగీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. అంతేకాకుండా, గతంలో ఎంసీసీ పోస్ట్ ఆఫీస్లో జరిగిన దొంగతనం కేసులో కూడా ఇతనికి సంబంధం ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందన్నారు .



# శ్యామ్ నాయక్ చేతుల మీదుగా కబడ్డీ పోటీల ప్రారంభం

**క్రీడలతో యువతలో క్రమశిక్షణ.. శ్యామ్ నాయక్ పిలుపు**

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని కొరారి గ్రామంలో కబడ్డీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో శనివారం ప్రారంభమయ్యాయి. గ్రామంలోని 'శ్రీ శ్రీ శ్రీ పోతరాజు యూత్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌ను ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న శ్యామ్ నాయక్‌కు గ్రామస్తులు, యువత డోలు వాయిద్యాలు, గిరిజన సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకుని, వారితో ముచ్చటించి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. కబడ్డీ మన మట్టి క్రీడ అని, ఇది శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల ప్రోత్సాహానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు శ్యామ్ నాయక్‌ను శాలువాతో



సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, ఉప సర్పంచ్ చాహకటి ఆనంద్ రావు, గ్రామ పటేల్ మాడవి భీము, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విశ్వనాథ్, నిర్వహణ కమిటీ సభ్యులు మాడవి రాము, ఆత్రం శేఖర్, రాజు, శంకర్, భీం రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాతృభాషను మరిస్తే మూలాలను కోల్పోయినట్లే

**గుడిరేవు పాఠశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం**

**-విద్యార్థులు రూపొందించిన కథల పుస్తకాల ఆవిష్కరణ**

**దండేపల్లి, ఫిబ్రవరి 21:** (ప్రజాజ్యోతి)"అమ్మ భాషను మర్చిపోవడం అంటే మన అస్తిత్వాన్ని, మన మూలాలను మరిచిపోవడమే.. ప్రతి ఒక్కరూ మాతృభాషలోనే మాట్లాడి మన సంస్కృతిని కాపాడుకోవాలి" అని గుడిరేవు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు బండారి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**పుస్తక రూపంలో పిల్లల కథలు:**

ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా సేకరించి, రాసిన కథలను పుస్తక రూపంలోకి తీసుకురావడం విశేషం. ఈ కథల పుస్తకాలను ప్రధానోపాధ్యాయులు ఆవిష్కరించి విద్యార్థులను అభినందించారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి ప్రయత్నాలు ఎంతో దోహదపడతాయని ఆయన కొనియాడారు.



**ఉత్సాహంగా 'కథ చెపుతాను వింటారా'**

వేడుకల్లో భాగంగా విద్యార్థుల కోసం 'కథ చెపుతాను వింటారా' అనే ప్రత్యేక శీర్షికతో కథల పోటీని నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా జానపద, నీతి కథలను వినిపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా ఉపాధ్యాయులు కర్నె నరేందర్, బి.రాజశేఖర్, ఎం.అనిత, సల్మా, పి.లచ్చన్న, ఏ.ఖండు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు ఉల్లాస్ అమ్మకు అక్షరమాలపై అవగాహన శిక్షణ..

**మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని ముల్కల్ల ఐజా కాలేజీలో శనివారం సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాధికారి ఏ. పురుషోత్తం ముఖ్య అతిథిగా హాజరై ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమంపై సర్పంచ్‌లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామం 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉన్న నిరక్షరాసులైన వయోజనులందరూ చదువు నేర్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. తమ తమ గ్రామాల్లో అమలవుతున్న అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని సర్పంచ్‌లు నిరంతరం పర్యవేక్షిస్తూ విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, గ్రామాల్లోని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ప్రతి నెల నిర్వహించే ఉపాధ్యాయతల్లిదండ్రుల సమావేశాలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి . వెంకటేశ్వరరావు, ఎంపీడీవో మోహన్, డీఆర్‌పీ సుమన్తో పాటు దండేపల్లి, భీమిని, కోటపల్లి, కాసిపేట, వేమనపల్లి మండలాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి!

**మంచిర్యాలప్రతినిధి ఫిబ్రవరి21 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.



# అక్రమ ఇసుక లారీ పట్టివేత



**జన్నారం,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి):** పాత అనుమతి తో ఇసుక తరలిస్తున్న లారీని అటవిశాఖ అధికారులు పట్టుకుని సీజ్ ఇందన్పల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల వైపు నుంచి ఉట్నూర్ వైపు వెళుతున్న టీఎస్04యూబీ8546 నంబర్ గల లారీని ఇందన్పల్లి చెక్పోస్టు వద్ద సిబ్బంది. తనిఖీ చేశారు. వారు చూపించిన అనుమతి పత్రం ఒక విధంగా, క్యూఆర్ కోడ్ ద్వారా పరిశీలించగా మరో విధంగా కనిపించడంతో అనుమానంతో మైనింగ్ అధికారులను సంప్రదించినట్లు తెలిపారు. లారీ తీసుకువచ్చిన క్వారీ నుంచి ప్రస్తుతం ఇసుక తోడటం లేదని మైనింగ్ అధికారులు తెలిపినట్లు రేంజ్ అధికారి తెలిపారు. క్యూఆర్ కోడ్ లో ఈనెల 3 వ తేదిన అనుమతి ఇచ్చినట్లు ఉందన్నారు. దీంతో లారీని సీజ్ చేసి రేంజ్ । కార్యాలయంలో పెట్టామన్నారు. ఇక నుంచి వే బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# లక్ష్యాలకు అంగవైకల్యం అడ్డు కాదు - రాథోడ్ రమేష్..

**మందమర్రి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి ):** విద్యార్థుల విజయాలకు అంగవైకల్యం అడ్డు కాదని సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా రాథోడ్ రమేష్ మాట్లాడుతూ గత వారం హైదరాబాద్ దోమలగూడలో జరిగిన రాష్ట్ర స్థాయి దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలలో పట్టణానికి చెందిన విద్యార్థి పి.వరన్ దేశ్ పాల్గొని విశేష ప్రతిభను కనబరిచి పథకం సాధించాడని అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో విజయం సాధించిన సందర్భంగా భవిత కేంద్రం నందు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అభినందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకం సాధించడం గర్వకారణం అని అన్నారు. శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీలలో పాల్గొని విజయాలు సాధించడం ఆదర్శప్రాయం అని అన్నారు. దివ్యంగా చిన్నారుల విజయాలు సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయి అని మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల తర్వాత ఓటరు ఆవేదన

**అధికార పీఠం కోసం రాజకీయ కసరత్తులు**




**మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు వెలువడి రోజులు గడుస్తున్నా ప్రజాస్వామ్యంపై ఓటర్ల విశ్వాసాన్ని కుదిపేస్తున్న పరిణామాలు మాత్రం ఇంకా ఆగడం లేదు. ప్రజలు తమ ఓటు హక్కుతో ఎన్నుకున్న ప్రతినిధులు, అధికార పీఠం దిశగా పయనించేందుకు రాజకీయ లెక్కలు మార్చుకుంటుండటం, పొత్తుల పేరుతో సూత్రాలను పక్కన పెట్టడంఈ దృశ్యం పలుచోట్ల కనిపిస్తోంది. ఎన్నికల్లో అనేక ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందగా, మరికొన్ని చోట్ల బీజేపీ, టీఆర్ఎస్ అభ్యర్థులు మెజారిటీ సాధించారు. అయితే ఆశ్చర్యకరంగాగెలిచినప్పటికీ అధికారంలోకి రాలేని పరిస్థితులు, ఓటమి పాలైనవారు అధికారానికి చేరువయ్యే దృశ్యాలు ప్రజలను విస్మయానికి గురి చేస్తున్నాయి. ఎన్నికల సందర్భంగా ప్రచారం లో అప్పటివరకు పరస్పరం రాజకీయ ప్రత్యర్థులుగా, ఎన్నికల వేళ 'శత్రువుల్లా' తలపడిన పార్టీలుఅధికార లాభాల కోసం ఒక్కటవుతున్నాయి. " హంగు" ఏర్పడిన చోట్ల 'పొత్తులు', 'మద్దతు' పేరుతో కొత్త సమీకరణాలు వెలుస్తున్నాయి. నిన్నటివరకు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించిన నేతలే, నేడు చేతులు కలుపుతూ అధికారానికి మార్గం సుగమం చేసుకుంటుండటం రాజకీయ నైతికతపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది.

**ఈ పరిణామాల మధ్య అసలు నష్టపోయేది ఎవరు.....?**

ఓటరే. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో తమ అభ్యర్థిని గెలిపించిన ప్రజలు, ఆ అభ్యర్థి ఇతర పార్టీలకు జంపు చేయడం లేదా వ్యూహాత్మక మద్దతులతో అధికార మార్గం మార్చుకోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. "మా ఓటు విలువ ఏమైంది?" అన్న ప్రశ్న వీధివీధినా వినిపిస్తోంది. ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమని, ప్రజల తీర్పే తుది నిర్ణయమని రాజకీయ వేదికలపై నినదించే నేతలుఫలితాల తర్వాత మాత్రం సూత్రాల్ని సడలించుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారమే లక్ష్యంగా మారినప్పుడు, ప్రజల ఆకాంక్షలు రెండో స్థానానికి వెళ్లిపోతున్నాయన్న భావన బలపడుతోంది.

**ఇందులో ఓటరు ఎలా ఓడిపోతున్నాడు......?**

ఈ రాజకీయ పరిణామాల్లో ప్రత్యక్షంగా ఓడిపోతున్నది ఓటరేనన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. ఓటు వేయడానికి ముందు పార్టీ సిద్ధాంతాలు, అభ్యర్థుల మాటలు, ప్రజలకు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు తీర్పు ఇస్తారు. కానీ ఫలితాల తర్వాత అదే అభ్యర్థి లేదా పార్టీ తమ వైఖరిని మార్చుకుంటేఓటరు సంకల్పం అర్థహీనంగా మారిపోతుంది. ఒకవైపు ప్రజలు ఎన్నుకున్న అభ్యర్థి అధికారానికి దూరమవుతుంటే, మరోవైపు ప్రజల మద్దతు లేని సమీకరణలు పాలనకు చేరువ కావడంఇది ప్రజాస్వామ్య ఆత్మకు విరుద్ధమని ఓటర్లు భావిస్తున్నారు. ఓటు హక్కు ద్వారా ప్రజలు పాలనపై నియంత్రణ కలిగి ఉండాల్సిన చోట, రాజకీయ చతురతలు ఆ నియంత్రణను బలహీనపరుస్తున్నాయన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితులు కొనసాగితే, భవిష్యత్తులో ఓటర్లలో నిరాశ పెరిగి, ఎన్నికల పట్ల ఆసక్తి తగ్గే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ఓటుతో ఏర్పడిన తీర్పును గౌరవించని రాజకీయ ధోరణివిరికి ప్రజాస్వామ్యానికే నష్టం చేకూర్చుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు మార్గమేంటి? పార్టీ మార్పిడులు, అవకాశవాద పొత్తులపై కఠిన నియమాలు అవసరమా? ఓటర్ల సంకల్పం వక్రీకరించబడకుండా ఉండాలంటే రాజకీయ పార్టీల బాధ్యత ఏమిటి? అనే చర్చలు మళ్లీ ఊపందుకుంటున్నాయి. మొత్తానికి, మున్సిపల్ ఎన్నికల తర్వాత చోటుచేసుకున్న ఈ 'చిత్రమైన' రాజకీయ సంఘటనలుఓటర్ల మనసుల్లో ఆవేదనను పెంచుతూ, ప్రజాస్వామ్య విలువలపై గాఢమైన ఆలోచనకు దారి తీస్తున్నాయి. ప్రజల తీర్పుకు నిజమైన గౌరవం దక్కే రోజే ప్రజాస్వామ్యం నిజంగా బలపడుతుందన్న ఆశతో ఓటరు ఎదురు చూస్తున్నాడు.




# కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నిక వాయిదా పడటం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. 22 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 8, బిఆర్ఎస్‌సిపిఐ కూటమి 14 స్థానాలు గెలుచుకున్నప్పటికీ, సరిపడ కోరం ఉన్నా ఎన్నిక జరగకపోవడంపై బిఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టు, పట్టణ బంద్ పిలుపులు ఉద్రిక్తతకు దారితీశాయి. అలాగే 11వ వార్డు కౌన్సిలర్ బొమ్మ భూమా గౌడ్ ఇంటికి సింగరేణి అధికారులు వెళ్లి ఫెన్సింగ్ తొలగించే ప్రయత్నం చేయడం వివాదంగా మారింది. కుటుంబ సభ్యులు దీనిని రాజకీయ కక్షసాధింపుగా ఆరోపిస్తున్నారు. భూమా గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు, కోరుకంటి చందర్లు ప్రజాస్వామ్య ప్రక్రియను అడ్డుకోవడం తగదని విమర్శించారు. కోరం ఉన్నప్పటికీ చైర్మన్ ఎన్నిక ఆలస్యం చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలున్నాయని ఆరోపించారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టడం, అధికార యంత్రాంగాన్ని ఉపయోగించడం సరికాదని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని నాయకులు హామీ ఇచ్చారు. ఇకనైనా మున్సిపల్ చైర్మన్ ఎన్నికను పారదర్శకంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.మట్టి క్రీడకు పట్టం.. కొరారిలో కబడ్డీ కేక

# యువతకు స్ఫూర్తిగా 'పోతరాజు యూత్' కబడ్డీ పోటీలు, ప్రారంభించిన అజ్మీరా శ్యామ్ నాయక్

**వాంకిడి,ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి ):** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని కొరారి గ్రామంలో కబడ్డీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. గ్రామంలోని 'శ్రీ శ్రీ శ్రీ పోతరాజు యూత్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కబడ్డీ టోర్నమెంట్‌ను ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గారు శనివారం ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న శ్యామ్ నాయక్ గారికి గ్రామస్థులు, యువత డోలు వాయిద్యాలు మరియు గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారితో కాసేపు ముచ్చటించి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ.. యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి గ్రామీణ క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి మరియు క్రీడాకారుల ప్రోత్సాహానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు శ్యామ్ నాయక్ గారిని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, ఉప సర్పంచ్ చాహకటి ఆనంద్ రావు, గ్రామ పటేల్ మాడవి భీము, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విశ్వనాథ్ పాల్గొన్నారు. అలాగే నిర్వహణ కమిటీ సభ్యులు మాడవి రాము, ఆత్రం శేఖర్, రాజు, శంకర్, భీం రావు, లక్ష్మణ్ మరియు గ్రామస్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలిచిన యువ నాయకుడికి పార్టీలోనే నిరాశ ?

**పార్టీ కోసం పోరాడిన యువకుడికి ప్రాధాన్యత ఎక్కడ ?**



**జైపూర్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** పులి పంజా విసిరినట్టుగా తన గంభీర స్వరంతో టీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడిన యువ నాయకుడు ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీలో నిరాశలో ఉన్నాడనే చర్చ రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.జైపూర్ మండల రాజకీయాల్లో మరో వివాదం తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టకాలంలోనూ ముందుండి పోరాడిన యువ నాయకుడికి ఇప్పుడు అదే పార్టీలో ప్రాధాన్యం లేకుండా పోయిందన్న ప్రచారం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.మండలంలోని షెట్పల్లి గ్రామానికి చెందిన బోండ్ల తిరుపతి రాజు గతంలో టీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పార్టీపై విమర్శలు గుప్పిస్తూ, స్థానికంగా జరుగుతున్న అక్రమాలను బహిర్గతం చేస్తూ చురుకైన పాత్ర పోషించిన యువకుడిగా గుర్తింపు పొందాడు. ఆ సమయంలో అతనిపై రెండు సార్లు బైండోవర్ కేసులు, రెండు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు, నాలుగు సోషల్ మీడియా కేసులు ఎదుర్కొన్నాడని సమాచారం. పార్టీ కార్యక్రమాల్లో ముందుండి పోరాడిన సందర్భాల్లోనే ఈ కేసులు నమోదయ్యాయని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. అలాంటి యువ నాయకుడిని పార్టీ పట్టించుకోకుండా డబ్బులు ఉన్న వారినే గుర్తిస్తారా? మూడు పార్టీలు మారిన వారికే పదవులా? కష్టకాలంలో పార్టీని పట్టుకున్నవారికి స్థానం లేదా?అనే ప్రశ్నలు కాంగ్రెస్ శ్రేణుల్లో వినిపిస్తున్నాయి. పార్టీ కోసం పని చేసిన నాయకుడిని పక్కనబెడితే, అతనిని నమ్ముకున్న వారిలో నిరుత్సాహం పెరుగుతుందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అప్పట్లో అధికార పార్టీని ఎదిరిస్తూ, గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన తిరుపతి రాజు, చివరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో తన వంతు కృషి చేశానని సన్నిహితులు పేర్కొంటున్నారు. కష్టకాలంలో పోరాడినవారిని గుర్తించకపోతే భవిష్యత్తులో పార్టీకి నష్టం జరుగుతుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. తిరుపతి రాజుకు పార్టీలో సరైన స్థానం కల్పిస్తారా? లేక ఈ అసంతృప్తి మరింత తీవ్రరూపం దాల్చుతుందా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

# సింగరేణి భవిష్యత్తు, కార్మిక హక్కులపై కీలక ప్రకటనలకు వేదిక

**శ్రీరాంపూర్‌లో నేడు ఐఎన్‌టీయూసీ మహాసభ**

**మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి సంస్థతో పాటు బొగ్గు గని కార్మికులు ఎదుర్కొంటున్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో, కార్మిక ఉద్యమంలో కీలక మలుపుగా నిలవనున్న సింగరేణి కార్మికుల మహాసభ నేడు మంచిర్యాల జిల్లా లోని శ్రీరాంపూర్‌లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో జరగనుంది. ఈ మహాసభ సింగరేణి భవిష్యత్తు దిశ, కార్మికుల హక్కులు, ప్రైవేటీకరణ ముప్పు, రానున్న వేతన ఒప్పందాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించే వేదికగా నిలవనుందని కార్మిక వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జి. సంజీవరెడ్డి మాజీ కార్మిక మంత్రి, మాజీ ఎంపీ, అఖిల భారత ఐఎన్‌టీయుసి అధ్యక్షులు, సి డబ్ల్యు సి సభ్యులు, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఏ ఐ సిసి సభ్యులు, మంచిర్యాల ఎమ్మెల్యే, మాజీ మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, బి. జనక్ ప్రసాద్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, చీజఔరా సభ్యులు, ఐఎన్‌టీయుసి సెక్రటరీ జనరల్ హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో కార్మిక ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న నేతలు ఒకే వేదికపై మాట్లాడనున్న నేపథ్యంలో ఈ మహాసభకు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఐఎన్‌టీయూసీ ప్రస్థానం కార్మిక ఉద్యమానికి పునాది**

1947లో ఏర్పడిన ఐఎన్‌టీయుసి, దేశంలో కార్మిక హక్కుల పరిరక్షణకు పునాది వేసిన జాతీయ కార్మిక సంఘంగా గుర్తింపు పొందింది. సంఘర్షణతో పాటు సంప్రదింపుల ద్వారా సమస్యలకు పరిష్కారం సాధించాలన్న విధానంతో, ప్రభుత్వ రంగ సంస్థలైన బొగ్గు గనుల్లో




కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతోంది. ఇక

నాడు సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఐఎన్‌టీయూసీ సింగరేణి సంస్థ లో నిర్వహించిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల మెజారిటీ మద్దతుతో విజయం సాధించి అధికారిక గుర్తింపు సంఘంగా ఎన్నికైంది. నేడు 2023 లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ప్రాతినిధ్య సంఘం గా గెలిచి కొనసాగుతున్నది. ఈ గుర్తింపు ద్వారా యాజమాన్యంతో నేరుగా చర్చించే అధికారం, జాతీయ స్థాయిలో సింగరేణి కార్మికుల సమస్యలను ప్రతినిధ్యం వహించే బాధ్యత ఐఎన్‌టీయూసీ కు లభించింది.దఐఎన్‌టీయూసీ ద్వారా కార్మికులకు లభించిన లాభాలు కొన్ని పరిశీలిస్తే ..గుర్తింపు సంఘంగా ఉన్న కాలంలో ఈ యూనియన్ ద్వారా సింగరేణి కార్మికులకు అనేక ప్రయోజనాలు చేకూరాయి. వేతన ఒప్పందాల అమలు, డీఏ పెంపు, అలవెన్సుల సవరణ, ఉద్యోగ భద్రత పరిరక్షణ, అవుట్‌సోర్సింగ్ నియంత్రణ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో ఒప్పందాలు కుదిరాయి. అదేవిధంగా గనుల్లో భద్రతా ప్రమాణాలు, మెడికల్ సదుపాయాల విస్తరణ, కాలనీల అభివృద్ధి, రిటైర్డ్ కార్మికుల పెన్షన్, గ్రాట్యుటీ అంశాల్లోనూ కీలక నిర్ణయాలు అమలయ్యాయి.

# ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు



**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ మహాత్మా సంతోష్ అధ్యక్షత వహించగా ఆదిలాబాద్ కి చెందిన ప్రముఖ కవి, పరిశోధకులు డా. ఉదారి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలుగు విభాగం అధ్యక్షులు డా. తన్నీరు సురేష్ సమన్వయము చేశారు. ఈ సందర్భంగా ఉదారి నారాయణ మాట్లాడుతూ మాతృభాషలో మాత్రమే సంపూర్ణ భావప్రకటనకు అవకాశం ఉందని పేర్కొన్నారు. మాతృభాషా సాహిత్యాలను అధ్యయనం చేయడం ద్వారా ఉన్నతమైన సంప్రదాయ విలువలు సంస్కృతి విశేషాలు తెలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ భాషలోని సౌందర్యం పదాల వినియోగం ఒక చైతన్యాన్ని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. మనసు పెట్టి గలిగితే ప్రతి వస్తువు స్పందిస్తుందని మనతో మాట్లాడు తుందని ఆ స్పందన లోనే సృజన పుడుతుంది అని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. మహాత్మా సంతోష్ మాట్లాడుతూ భాషల మనుగడ ప్రమాదం స్థాయిలోకి వెళ్లకుండా కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. పరభాషలు నేర్చుకున్నా మాతృభాషను మరువరాదని పేర్కొన్నారు. తెలుగు భాష వాడకం పైన ఇప్పటి తరానికి సరైన దిశా నిర్దేశం చేయవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. అధ్యక్షులు డా. సురేష్ మాట్లాడుతూ తెలుగు భాషలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాతృభాషలో అమృతనం ఆత్మీయత ఉంటుందని పేర్కొన్నారు. హిందీ ఆచార్యులు డా. సంతోష్ కుమార్ మాట్లాడుతూ మాతృభాషా పరిరక్షణలో అందరం కలిసి కట్టుగా కృషి చేయాలనీ భాషల ద్వారానే సృజనాత్మక నైపుణ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఉదారీ నారాయణ గారికి కళాశాల ప్రిన్సిపాల్ స్టాఫ్ కలిసి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కార్యక్రమంలో అధ్యాపకులు రాజ్ కుమార్, శంకరయ్య, ప్రేమలత, నాగేశ్వర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, సంధ్యారాణి, కవిత, మల్లయ్య, స్వప్న , స్వామి, శ్రీనివాస్, ప్రశాంత్ బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంకై నిరంతరం కృషి

**5వ వార్డు కౌన్సిలర్ కొదండవార్ స్వప్నరాణి**

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:** ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని 5వ వార్డు కౌన్సిలర్ కొదండవార్ స్వప్నరాణి తెలిపారు. నేడు 5వ వార్డులో స్వంత నిధులతో నూతన వాటర్ మోటార్ ఏర్పాటు చేసి బజార్‌వాడి రహ్మత్ నగర్ వాసుల నీటి సమస్యను పరిష్కరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జంజీరాల తిరుపతి గారి ఇంటి నిర్మాణంలో స్లాబు వేయుటకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వప్నరాణి మాట్లాడుతూ, ప్రజలు ఎంతో విశ్వాసంతో తనను గెలిపించారని, వారి ఆశలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. 5వ వార్డు సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యురాలిని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖలీమ్ గారిని వార్డు ప్రజలు సాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల సాయి కృష్ణ, తిరుపతి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బోగస్ ఓట్ల పోలింగ్‌పై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు బిజెపి ఫిర్యాదు

**మంచిర్యాల, 18, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల్లో బోగస్ ఓట్లు పోలింగ్ చేయించిన ఘటనపై బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను బుధవారం ఆశ్రయించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 52వ డివిజన్‌లో బోగస్ ఓట్లు పోలింగ్ అయ్యాయని ఆరోపిస్తూ, 52వ డివిజన్ బీజేపీ అభ్యర్థి కోటగిరి స్వాతి రవి కుమార్తో కలిసి హైదరాబాద్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డిను కలిసి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనైతిక మార్గాల్లో విజయం సాధించిందని ఆరోపించారు. జన్మభూమి నగర్ పరిధిలోని ఇంటి నంబర్ 4-128 వద్ద మందమర్రి మున్సిపాలిటీకి చెందిన దాదాపు 130 బోగస్ ఓట్లను 52వ డివిజన్ ఓటర్లుగా నమోదు చేయించి, పోలింగ్ రోజున అక్కడ ఓట్లు వేయించారని తెలిపారు. అలాగే ఇంటి నంబర్లు 4-59, 4-101ఎ వద్ద లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ ఓటర్లను ఇక్కడ నమోదు చేయకుండా మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేయించారని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇలా ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచిందన్నారు., ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి బోగస్ ఓట్లతో గెలిచిన 52వ డివిజన్ కార్పొరేటర్ స్రవంతి కిషోర్ ఎన్నికను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, కోటగిరి రవి కుమార్, మాజీ ఎంపీపీ బేర సత్యనారాయణ, నల్ల రవి కుమార్తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ అరెస్టు చేసిన పోలీసులు

**వాంకిడి,పీబ్రవరి 21(ప్రజాజ్యోతి):** ఇండియా ఏ ఎల్ ఎక్స్‌పో లో నిన్న కాంగ్రెస్ గుండాలు భారతమండపంపై దాడి చేసి భారతప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారిని అవమానపరచాడని నిరసిస్తూ ఈరోజు అనగా 21.02.2026 భారతీయ జనతా యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి బయలుదేరి ఉదయాన్నే పోలీసులు వచ్చి భారతీయ జనతా విమర్శ నాయకులు అరెస్ట్ చేయడం జరిగింది. భారతీయ జనతా యువమోర్చా వాంకిడి మండల అధ్యక్షుడు వికాస్ కూడా అరెస్ట్ చేయడం జరిగింది.




# మాతృభాషని పరిరక్షించుకోవాలి

సారంగాపూర్, ఫిబ్రవరి 21.ప్రజా జ్యోతి : అడెల్లి గ్రామంలోని లోటస్ అడ్వాన్స్ పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బిసు జోసెఫ్ మాట్లాడుతూ దేశంలో జీవిస్తున్న ప్రజలందరూ తమ తమ మాతృభాషని గౌరవించుకోవాలని, మాతృభాషలోనే మాట్లాడాలని,భాష గొప్పతనాన్ని అవసరాన్ని పిల్లలకు వివరించారు . అనంతరం కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ మాట్లాడుతూ వ్యక్తులు తమ భావాన్ని వ్యక్తీకరించే సాధనమే భాష అని ప్రస్తుత కాలంలో తెలుగు భాషను మర్చిపోయి ఆంగ్ల భాషని మాతృభాషగా భావిస్తున్నారని అది తప్పని తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ అమ్మ భాషగా వర్ణించారు. విద్యార్థులందరూ ఇంటి వద్ద మమ్మీ డాడీ వాటికి స్వస్తి పలికి అమ్మా నాన్న అన్నా



చెల్లి అని మధురమైన తెలుగు భాషలో మాట్లాడాలని అన్నారు. నాటికల ద్వారా పాటల ద్వారా భాష గొప్పతనాన్ని తెలిపిన విద్యార్థులను అభినందించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బిషు జోసెఫ్,కరాస్పాండెంట్ గోస్కుల ప్రవీణ్, పాఠశాల ఉపాధ్యాయులు సరస్వతి,రాణి,కావ్య, అర్చన, మంజుల,రమ,శిరీష, వినీత, రాథోడ్ రాము పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి - సర్పంచ్

నేరడిగొండ ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి ): మండలంలోని వడూరు గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ వద్ద మోటార్ పంపు చెడిపోవడంతో ప్రజలకు తాగునీటి సమస్య ఇబ్బందిగా ఉందని తెలుసుకున్న సర్పంచ్ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నూతన మోటార్ పంపు బిగించి నీటి సమస్యను పరిష్కరించారు. నీటి సమస్యలు తీర్చిన సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామపంచాయతీ సభ్యులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్, ఉప సర్పంచ్ ఏ. మమత, పంచాయతీ సెక్రెటరీ సద్దాం, వార్డు సభ్యులు లక్ష్మణ్, చిన్న తదితరులు ఉన్నారు.



## ఫలించిన ఎంపీ నగేష్ ప్రయ త్నం

**జిల్లాలో ఫిబ్రవరి 27 వరకు సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు**

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ): ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు నిలిపి వేసిన విషయం తెలుసుకొని ఆదిలాబాద్ పార్లిమెంట్ స భ్యులు గోడం నగేష్ శుక్రవా రం కేంద్ర టెక్స్టైల్ మంత్రాల యం జాయింట్ కార్యదర్శి కి విజ్ఞప్తి చేస్తూ జిల్లాలో రైతుల పత్తి పంట ఇంకా నిల్వలు ఉ న్నాయని వాటిని కొనుగోలు కొరకు సమయాన్ని పొడిగిం చాలని చేసిన విజ్ఞప్తి మేరకు కొనుగోలు తేదీని 27 ఫిబ్రవరి 2026 వరకు పొడిగిస్తూ కాట న్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేసింది.



# ఎన్నికల విరామం ముగిసింది.. 23న ప్రజావాణి తిరిగి ప్రారంభం



ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేసిన 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రతి సోమవారం యథావిధిగా వినతుల స్వీకరణ జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని పునఃప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రజలు, దరఖాస్తుదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.

# రుద్రపూర్ హెటీగూడ వాగు బ్రిడ్జి వద్ద 2.ఎండ్లబండ్లు బోల్తా.

**ప్రవీణ్, లక్కన్నరైతులకు తీవ్ర గాయాలు, తప్పిన ప్రమాదం..**

**రైతులను పరామర్శించిన సురేష్ రుద్రపూర్ సర్పంచ్... హెటీగూడ సర్పంచ్..**

చింతలమానేపల్లి :ఫిబ్రవరి 21.(ప్రజాజ్యోతి ). ప్రతినిధి: కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని రుద్రపూర్,హెటిగూడ మధ్యలో వాగు బ్రిడ్జి ఉంది. ఆ బ్రిడ్జి కి ఇరువైపు ల మొరం మట్టి వేయకుండా వదిలేసారు. నిత్యం,ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, దాదాపు 100ఎండ్ల బండ్లు పొలాలకు రైతులు వెళ్తుంటారు. ఈ బ్రిడ్జి సైడ్ మట్టి వేయనందునపొలాల నుండి వడ్లు, లోడ్ తో వస్తున్నా ఎండ్ల బండ్లు సైడ్ మట్టి వేయన్నదున క్రింద పడి ప్రమాదాలురైతులకు జరుగుతున్నవి.ప్రవీణ్, లక్కన్న రైతుల ఎండ్ల బండ్లు వడ్లు లోడ్ తో వాగు వద్ద జారీ బోల్తా పడ్డాయి. తీవ్ర గాయాలయ్యాయి.అధికారులకు చెప్పిన పట్టించుకువడం లేదు.ఇప్పటివరకు నెలలులో 10ఎండ్ల బండ్లు పడ్డాయి,రైతులకు ఈ బ్రిడ్జి సైడ్ మట్టి వేయానందున తీవ్ర ప్రమాదాలు జరిగుతున్నవి.ప్రాణ నష్టాలు జరిగే ప్రమాదం ఉంది. వాగుబ్రిడ్జి దాటి ప్రయాణం చేసేవారు భయందోళన్లో ప్రయాణం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి బ్రిడ్జి కి ఇరువైపులా మట్టి వేసి రైతు లకు ప్రమాదాలు నుండి కాపాడాలని రైతులు, సర్పంచ్, సురేష్ కుడిమేత.రుద్రపూర్,, హెటీగూడ సర్పంచ్ తెలిపారు.



# వ్యవసాయం చేసే యువకులకు ప్రభుత్వం అండగా ఉండాలి

లక్షణచాంద, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి): వ్యవసాయం చేసే యువకులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడాలని తాజా మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. రోజు రోజుకి దేశానికి అన్నం పెడుతున్న యువ రైతులకు పెళ్లి చేసుకోవడం కష్టంగా మారిందన్నారు. వ్యవసాయం చేసే యువకులకు పిల్లనివ్వడానికి ఎవరు ముందుకు రావడం లేదని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంకు అన్ని వ్యవసాయ సంఘాలు ఇచ్చిన సూచనల వలె తీసుకున్న నిర్ణయం లాగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులు ముందుకు రావాలన్నారు.తెలంగాణలో కూడా వ్యవసాయం చేసే యువకులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పది లక్షల



రూపాయల ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి వివాహం జరిగే లా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న కాలంలో ఎవరు కూడా వ్యవసాయం చేయడానికి ముందుకు రారని ఆయన ఉన్నారు.

# శివాజీ జయంతి ర్యాలీలకు పోలీసు అనుమతులు తప్ప నిసరి



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి):** జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న సంద ర్భంగా ఎలాంటి ర్యాలీలకైనా సభలకైనా ముందస్తు అను మతులు తప్పనిసరిగా తీసు కోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియ జే శారు. శివాజీ జయంతి సంద ర్భంగా జిల్లావ్యాప్తంగా జరిగే ర్యాలీలకు తప్పనిసరిగా ముం దస్తు అనుమతులను పొందా లని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా బైక్ ర్యాలీలు అ నుమతులు లేకుండా చేయ రాదని సూచించారు. పట్ట ణంలో శాంతిభద్రతల సమ స్యలు తలెత్తకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి, ముందస్తు చర్యలు చేపట్టడానికి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. ముఖ్యంగా ర్యాలీలలో డీజేలకు అనుమతి లేదని తెలిపారు. శబ్ద కాలుష్యం కలగకుండా అధిక శబ్దం వల్ల ప్రమాదాలు సంభవించకుండా డీజేలు నిర్వహించ రాదన్నారు. అదేవిధంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా తల్వార్లతో, కత్తులతో ప్రదర్శనలు చేయరాదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కత్తులతో తలవార్లతో సోషల్ మీడియా నందు పోస్టులు పెడుతూ వాట్సఅప్ నందు స్టేటస్ గా ఉంచుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చర్యలు తప్పమన్నారు. ర్యాలీలలో రంగురంగుల పేపర్లు వచ్చే యంత్రాలకు, హోలీ రంగులకు అనుమతులు లేవని తెలిపారు. అనుమతులు తీసుకొని ర్యాలీలు నిర్వహించే మార్గంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టడానికి ముందస్తు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. ర్యాలీలలో ఇతర మతాలను కించపరిచేలా స్లోగన్లు చేయడం చట్టరీత్యా నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు.

# రైతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ - ఉప సర్పంచ్



**నేరడిగొండ ఫిబ్రవరి 21( ప్రజాజ్యోతి ):** కుమారి గ్రామ రైతులు గ్రామంలో 3 ఫేజ్ కరెంట్ సమస్యలు ఉండడంతో కుప్టి గ్రామం యందు సబ్ స్టేషన్ నిర్మింప చేస్తే కుప్టి,కుమారి, గాజిలీ, గాంధారి, తర్ణం,గ్రామాలకు త్రీ పేజ్ సమస్య తీరుతుందని అదేవిధంగా కుమారి గ్రామపంచాయతీలో గల గాజిలి గ్రామ రైతులకు తోక మాల యందు అధిక భూములు ఉన్నందున నీటి సౌకర్యం ఉన్న గాని త్రీఫేస్ కరెంట్ సౌకర్యం నీటి ఉన్న ప్రాంతానికి త్రీఫేస్ లేకపోవడంతో రెండు పంటలు పండవలసిన నీటి ఉన్న ప్రాంతానికి త్రీఫేస్ కరెంటు లైన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి వినతి పత్రం అందజేశారు. కుప్టి లో సబ్ స్టేషన్ నిర్మించాలని అలాగే నేరడిగొండ మండలంలోనే అధికంగా కుమారి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో అధికంగా రబి సాగు చేస్తున్నారని గ్రామ రైతులు పండించిన పంటను కుమారి గ్రామంలోని కొనుగోలు చేయాలని, అలాగే కుమారి నుండి గాజిలి వరకు బీటీ రోడ్డు వేయించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి కుమారి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ కుప్టి,కుమారి, గాజిలి ప్రజలతో కలిసి ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించి పలు సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఇందులో కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఆడెపు. రవి. మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, బద్దం రమణారెడ్డి, మండల నవీన్, బండారి శ్రీనివాస్, ఏలేటి రాకేష్ రెడ్డి, వార్డ్స. రాజారామ్, వార్డ్స. వినోద్, బాధ. వెంకటరమణ, సామ లక్ష్మారెడ్డి, మాధవి బాపూరావు, గోడెం రాములు, చిక్రం శ్రీరామ్, గెడెం జంగు బాబు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని దుర్వినియోగం చేయవద్దు



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమాల ను అరికట్టేందుకు పట్టణం లో ని రేషన్ డీలర్లతో ప్రత్యేక స మావేశం నిర్వహించినట్లు ఆ దిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. తెల్ల రేషన్ కా ర్డు దారులకు మాత్రమే రాయి తీ బియ్యం సరఫరా చేయాల ని, ఇతరులకు విక్రయించడం లేదా బ్రోకర్లతో కుమ్మక్కై దు ర్వి నియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హె చ్చరించారు. రాయితీ బియ్యా న్ని అక్రమంగా సేకరించి మార్కెట్‌లో విక్రయించే బ్రోకర్ల పై బైండోవర్ చర్యలు తీసుకు ని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేస్తా మని తెలిపారు. పదే పదే ని బంధనలు ఉల్లంఘించిన డీల ర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేసే చ ర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఒక బ్రోకర్ వ్యవహారంలో సంబంధిత డీలర్ పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.ప్రజలు ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని సద్విని యోగం చేసుకోవాలని, ఎలాం టి అక్రమాలు గమనించిన వెం టనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా కొందరు బ్రోకర్లు మహారాష్ట్రకు రాయితీ బి య్యాన్ని తరలిస్తూ పట్టు పడ డం జరిగిందని, మహారాష్ట్ర లో కొనుగోలు చేసే వ్యక్తిపై సై తం కేసులు నమోదు పడతా యని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు రాయితీ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్రోకర్లకు విక్రయించడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఒకవేళ బ్రోకర్లు కొనుగోలు చేసిన ప్రజల పేర్లు తెలియ జేస్తే వారిపై సైతం చట్ట ప్రకా రం చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిటి ఎన్ఫోర్స్మెంట్ మహేష్, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్ విమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ ఎస్సై రమ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో చూసి... వెంటనే స్పందించి.....రూ.2,50,000/- ఎల్ ఓ సి మంజూరు చేయించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**ప్రజల కష్టాల్లో అండగా నిలబ డటం నా బాధ్యత ఆడే గజేందర్**



**నేరడిగొండ, ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన బుక సుమి త్ అనారోగ్యంతో బాధపడు తున్న విషయం ఇటీవల పత్రి కల్లో వెలువడగా, అదే సమా చారాన్ని సోషల్ మీడియా ద్వారా గమనించిన బోథ్ ని యోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వెంట నే స్పందించారు. బాధిత కు టుంబ సభ్యులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి వి వరాలు తెలుసుకున్నారు.తన వంతుగా ఆర్థిక సాయం అం దించడంతో పాటు, అత్యవస ర వైద్యం కోసం రూ.2,50,00 0/- లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) మంజూరు చేయించి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసు పత్రికు వెళ్లి బాధితుడికి అం దించి, వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించా లని కోరారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పో తారెడ్డి, యండి సద్దాం, మౌలా నా తదితరులు పాల్గొన్నారు. ఆడే గజేందర్ స్పందన పై స్థా నికులు అభినందనలు తెలి పారు.

# పోలీస్ క్రీడల్లో జిల్లాకు 6 పథ కాలు

**పోలీస్ క్రీడల్లో పథకాలు సా ధించిన మహిళా కానిస్టేబుళ్లు**

**400, 800 మీటర్ల పరుగులో స్వర్ణ పథకాన్ని సాధించిన ఏ ఆర్ కానిస్టేబుల్ పి.పూజ**

**4ఠ100 పరుగులో కాంస్య పథకం**

**యోగాలో రెండు పథకాలు సా ధించిన మహిళ కానిస్టేబుల్**

**70 కేజీల కేటగిరి వెయిట్ లి ఫ్టింగ్ లో కాంస్య పథకం**

**అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి):** రెండు రోజుల క్రితం సైబరా బాద్ పోలీస్ కమిషనరేట్ ప రిధిలో ప్రారంభమైన తెలంగా ణ రాష్ట్ర పోలీసు గేమ్స్, స్పో ర్ట్స్ మీట్ లో ఆదిలాబాద్ జి ల్లా కు సంబంధించిన మహి ళా కానిస్టేబుళ్లు అద్భుత ప్రద ర్శన ప్రదర్శించి 400 మీటర్స్, 800 మీటర్ల పరుగులో 2 స్వ ర్ణ పథకాలను పి పూజ సా ధించారు. యోగా లో జిల్లాకు చెందిన రూపా అనే మహిళా కానిస్టేబుల్ రెండు కేటగిరీల లో బంగారు, కాంస్య పథకా లను సాధించి, జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను శిఖర స్థాయికి చేర్చారు. అదేవిధంగా 4100 రిలే పరుగులు నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన ఇద్దరి తో కలిసి జిల్లాకు చెందిన ఇద్ద రు మహిళ కానిస్టేబులు పి పూజ, ఎం రోహిని లు కాంస్య పథకాన్ని సాధించారు. ఈ క్రిడ లలో జిల్లాకు పథకాలు రావ డంతో జిల్లా ఎస్పీ ఈ మహి ళా కానిస్టేబుళ్లను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా 70 కిలోల క్యాట గిరిలో వెయిట్ లిఫ్టింగ్ నందు రూప్ సింగ్ అనే కానిస్టేబుల్ కు కాంస్య పథకం లభించింది. జిల్లాకు మరిన్ని పథకాలు రా వాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రదర్శన కనబ రిచి జిల్లా పోలీసు స్థాయిని కీ ర్తిని శిఖర స్థాయికి చేర్చాలని ఆశీర్వదించారు.



# జిల్లాలో మొట్టమొదటిసారిగా "ఖాకి కిడ్స్" నూతన కార్యక్ర మం ప్రారంభం

చెందిన పలు ప్రభు త్వం ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు "ఖాకీ కిడ్స్" గా మా రనున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లో ఒక్కొ క్క కానిస్టేబుల్ ని ఎంపిక చేసి ఈ కానిస్టేబుల్ ప్రతి వారంలో మూడు పాఠశాలలను సంద ర్శించి విద్యార్థులకు సైబర్ క్రై మ్ పై, ట్రాఫిక్ నియమ నిబం ధనలపై అవగాహన కల్పించి వారిని "ఖాకీ కిడ్స్" గా మార్చ నున్నారు. అవగాహన పొంది న ప్రతి ఒక్క విద్యార్థికి జిల్లా పోలీసు శాఖ తరపున ఒక బ్యాడ్జిను అందజేయడం జరు గుతుంది. వీరు తమతో పా టుగా తమ కుటుంబ సభ్యు లను తల్లిదండ్రులను చుట్టు పక్కల వాళ్ళని వారికి తెలిసి న ప్రతి ఒక్కరిని హెల్మెట్ ధరిం చేలా ప్రోత్సహించాలని, రోడ్డు పై ట్రిబల్ రైడింగ్, కార్ల నందు సీట్ బెల్ట్, రాష్ డ్రైవింగ్ జరగ కుండా ప్రోత్సహించి ప్రమాదాలను అరికట్టేలా తమ వం తు పాత్ర పోషించాలని పోలీసు వ్యవస్థకు సహకరించి ప్రా ణనష్టాన్ని తగ్గించాలని తెలిపారు. అదేవిధంగా దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ క్రైమ్ నేరాలను అరిక ట్టడానికి అవగాహన మాత్రమే ఉపయోగపడుతుందని, అవ గాహన కల్పించి చైతన్య పరచడం తో సైబర్ నేరాలను అరి కట్టవచ్చని తెలిపారు. వీరంద రి కీ ప్రతి రోజు జిల్లాలో జరు గుతున్న నూతన సైబర్ క్రైమ్ పద్ధతులను సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న తీరులను వివరించి చైతన్యపరచాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ప్రా ముఖ్యతను తెలియజేయాల ని తెలిపారు. సైబర్ క్రైమ్ జరి గిన వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచిం చారు. అదేవిధంగా విద్యార్థు లు ఇంటర్నెట్ వాడటంద్వారా వాటిచే జరిగే దుర్వినియోగం, ఆన్లైన్ మోసాలు, వాటి వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన పి మౌనిక ఐపిఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె స్వామి, ప్రేమ్ కుమార్, ప్రణయ్ కుమార్, రిసర్వ్ ఇన్స్పెక్టర్లు టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్ గా బండారి అనూష బాధ్యతలు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపల్ సర్వ తోముఖాభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తాన ని మున్సిపల్ చైర్ పర్సన్ బం డారి అనూష సతీష్ అన్నారు. శనివారం ఆమె పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. శాస్త్రోక్త పూజ ల అనంతరం తన సీట్లో ఆసీనులయ్యారు. సర్వమత ప్రార్థ నలతో ఆశీర్వచనాలు అందించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి తో పాటు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, పలువురు కాంగ్రె స్ నేతలు , కౌన్సిలర్లు ఆమెకు అభి నందనలు తెలియచేశా రు. తనకు పదవి దక్కేలా కృ షి చేసిన కంది శ్రీనివాస రెడ్డి తో పాటు ప్రతీ ఒక్కరికి అనూ ష కృతజ్ఞతలు తెలిపారు. 49 వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరి ష్కారానికి కృషి చేస్తానన్నా రు. మున్సిపల్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమన్నారు. నూత న మున్సిపల్ చైర్ పర్సన్ కు అన్ని విషయాలలో తగిన తో డ్పాటునందిస్తూ ఆదిలాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిది ద్దుతామని అభివృద్ధి చేస్తామ ని కంది శ్రీనివాస రెడ్డి అన్నా రు. ఈ కార్యక్రమంలో మున్ని పల్ వైస్ చైర్మన్ మహ్మద్ రో హిత్ , కౌన్సిలర్లు, ఆత్మ చైర్మన్ సంతోష్ రావు,డీసీసీబీ మాజీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సుజాత, పట్టణ కాంగ్రెస్ ము ఖ్య నేతలు, కార్యకర్తలు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## దొంగ వస్తువులు కొనుగోలు చేసిన స్క్రాప్ దుకాణ యజ మాని అరెస్ట్ రిమాండ్




**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి):** బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 20వ తేదీన దిగ్నూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అందే స్వామి ఇచ్చి న ఫిర్యాదు మేరకు బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు బోథ్ సీఐ డి. గురుస్వామి తెలిపా రు. గత నెలలో దిగ్నూర్ గ్రా మానికి చెందిన ఒక బోర్‌వెల్ పాడవడంతో, అందులోని ప ది పైపులను బయటకు తీసి అదే గ్రామానికి చెందిన కొరెల్లి రామకృష్ణ ఇంటి స్థలంలో ఉం చారు. ఈ నెల 16వ తేదీన యజమాని ఇంట్లో ఎవరూ లే ని సమయంలో, కొరెల్లి రామ కృష్ణ ఆ పైపులలో ఆరు పైపు లను దొంగిలించి నట్లు తెలిపా రు. అందులో నాలుగు పైపు లను ఇచ్చోడ లోని షేక్ ము జాహిద్ అనే స్క్రాప్ దుకాణ యజమానికి విక్రయించినట్లు విచారణలో తేలింది. దొంగత నం చేసిన వస్తువులు అని తెలిసినా కొనుగోలు చేసినం దుకు షేక్ ముజాహిద్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి నట్లు తెలిపారు. అలాగే దొంగ తనం చేసిన రామకృష్ణను కూ డా అరెస్ట్ చేసి రిమాండ్‌కు పం పినట్లు పేర్కొన్నారు. దొంగిలిం చిన వస్తువుల విలువ సుమా రు రూ. 3,000 వరకు ఉం టుందని తెలిపారు. దొంగతనం చేసిన వస్తువులను కొనుగోలు చేసే స్క్రాప్ దుకాణ యజమా నులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ ఎస్సై జి సంజయ్ పాల్గొన్నారు.

## బరంపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న జిల్లా ఎస్పీ

**పూర్ణకుంభంతో జిల్లా ఎస్పీ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**

**స్వామివారికి దర్శించి, పూజా కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా తలమడు గు మండలం బరంపూర్ గ్రా మం లో ఉన్న సుప్రసిద్ధ శ్రీ వెం కటేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరగ నున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పా ల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలి కి స్వామివారిని దర్శించారు. శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శిం చిన జిల్లా ఎస్పీ పూజా కార్యక్ర మాలు నిర్వహించడం జరిగిం ది. స్వామివారి కరుణ కృపా కటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.



